31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 17 అక్టోబర్ 2025 పేజీలు : 8

## అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

- నిబంధనల మేరకు వార్డు సభలు నిర్వహించాలి
- మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి
- మున్సిపల్ కార్యాలయం ముందు కాంగ్రెస్ శ్రేణుల నిరసన



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 16 :** అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, నిబంధనల మేరకు వార్డు సభలు నిర్వహించాలని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు.గురువారం జగిత్యాల పట్టణంలో ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా వార్డు సభలు నిర్వహించి,కొందరికి మాత్రమే ఇండ్లను కేటాయించడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు.ఈ

2లో

## 'మెటా ఫండ్' పేరుతో ఆన్‌లైన్ కాయిన్ మోసంబీ కింగ్‌పిన్ అరెస్ట్

◆సుమారు రూ. 25 నుండి 30 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టి మోసపోయిన బాధితులు

**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 16 :** ఆన్‌లైన్‌లో 'మెటా ఫండ్' అనే నకిలీ కాయిన్ యాప్‌ను సృష్టించి, అధిక లాభాల ఆశ చూపి ప్రజల నుండి సుమారు రూ. 25 కోట్ల నుండి 30 కోట్ల వరకు పెట్టుబడులు వసూలు చేసి మోసం చేసిన కేసులో ప్రధాన నిందితుడు వరాల లోకేశ్వర్‌రావు (32 సం., మల్కాజ్‌గిరి, హైదరాబాద్ నివాసి)ను కరీంనగర్ పోలీసులు నిన్న రాత్రి అరెస్ట్ చేశారు.సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ల తయారీలో నైపుణ్యం కలిగిన లోకేశ్వర్‌రావు, కరీంనగర్‌కు చెందిన తులసి ప్రకాష్ (56 సం.), బూర శ్రీధర్ (54 సం.), దాసరి రాజు (39 సం.), దాసరి రమేష్ (50 సం.), కట్ల సతీష్ (49 సం.) లతో కలిసి ఈ మోసానికి ప్రణాళిక రచించారు.

**మోసం వివరాలు:**

లోకేశ్వర్‌రావు నకిలీ 'మెటా ఫండ్' ఆన్‌లైన్ యాప్‌ను, కాయిన్లను సృష్టించారు.రూ. 90,000 పెట్టుబడికి 1,000 కాయిన్లు ఇస్తామని, నెల రోజుల్లో మూడు రెట్లు లాభంతో అమ్ముకోవచ్చని ప్రజలను నమ్మించారు.బాధితులను నమ్మించడానికి రిసార్ట్‌లు, గోవా, విదేశీ ట్రిప్‌లకు తీసుకెళ్లి ప్రలోభాలకు గురిచేశారు.బాధితుల నుండి డబ్బును నగదు రూపంలో తీసుకుని, కేవలం ఆన్‌లైన్‌లో నకిలీ ఐడీలు, కాయిన్లను కేటాయించారు. డబ్బు విత్‌డ్రా చేయలేని విధంగా యాప్‌ను రూపొందించారు.చివరికి యాప్‌ను ఆన్‌లైన్ నుండి తొలగించి ప్రజలను మోసం చేశారు.

**దర్యాప్తు, అరెస్ట్‌లు:**

కరీంనగర్ రూరల్ మరియు కరీంనగర్–II టౌన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి.ప్రాథమిక దర్యాప్తులో తులసి ప్రకాష్, బూర శ్రీధర్, దాసరి రాజు, దాసరి రమేష్, కట్ల సతీష్‌లను గతంలోనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు.దర్యాప్తులో భాగంగా ప్రధాన నిందితుడు వరాల లోకేశ్వర్‌రావును నిన్న రాత్రి ఎల్.యం.డి. అలుగునూరు వద్ద అరెస్ట్ చేశారు.నిందితుల వద్ద నుండి బాధితుల డబ్బుతో కొనుగోలు చేసిన ఆస్తుల పత్రాలు, 30 తులాల బంగారం, మొబైల్ ఫోన్లు, ట్యాబ్‌లు, అలాగే ప్రధాన నిందితుడి వద్ద నుండి ఒక బి.ఎం.డబ్ల్యూ. కారు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకుని ఛేదించిన పోలీస్ సిబ్బందిని కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అభినందించారు.






**ప్రజలకు విజ్ఞప్తి:**

ఆన్‌లైన్ ద్వారా అధిక లాభాలు వస్తాయని చెప్పి పెట్టుబడులు పెట్టమని ఎవరైనా చెబితే జాగ్రత్త వహించాలని, తప్పుదోవ పట్టించే యాప్‌లు లేదా అనుమానాస్పద పెట్టుబడి పథకాలలో డబ్బు పెట్టి మోసపోవద్దని కమిషనర్ ఆఫ్ పోలీస్, కరీంనగర్ జిల్లా పోలీస్ తెలియజేశారు. మోసాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే Dial-100 / 1930 (సైబర్ హెల్ప్‌లైన్) కు సమాచారమివ్వగలరు.

### పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో

## 24 గంటల అధునాతన వైద్య సేవలు

- ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు అందించడంలో గణనీయమైన మార్పులు
- 50 పడకల నుండి 100 పడకలకు పెంపు
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 16 :** పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన అనంతరం ఆసుపత్రిలో వైద్యశాఖ అధికారులతో కలిసి మీడియా సమావేశం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు నిర్వహించారు.ముందుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి రోజు ఒక్కో రకం రంగులతో వాడే బెడ్ షీట్ ల వినియోగాన్ని ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...రాష్ట్రంలోనే తొలి సారి ప్రతి రోజు ఒక్కో రకం రంగులతో కొన్ని బెడ్ షీట్ లను వినియోగించడం పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభిస్తున్నట్టు తెలిపారు.ఈ విధానం వల్ల ప్రతిరోజు శుభ్రమైన బెడ్ షీట్లను గుర్తించవచ్చన్నారు.అదేవిధంగా జిల్లా కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నూతన భవన నిర్మాణం శరవేగంగా సాగుతోందని చెప్పారు. గత నెలలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలోనే సేవల విషయంలో మొదటి స్థానంలో ఉందని అన్నారు. సెప్టెంబర్ మాసంలో 250 మంది గర్భిణి స్త్రీలకు ప్రసూతి సేవలు అందించడం జరిగిందని అలాగే గతంలో కంటే ఆసుపత్రిలో 26,730ఓ.పిసేవలు అందించారని, 123 మంది గర్భిణి

2లో

### అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో

## ముందస్తు దీపావళి సంబరాలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 16 :** దీపావళి పండుగ వెలుగులు నింపే పండుగ అని మరియు ఆనందోత్సవాల మధ్య వేడుకగా నిర్వహించుకునేటువంటి గొప్ప పండుగని, చీకటిపై వెలుగు మరియు చెడుపై మంచి సాధించిన విజయం ఈ పండుగను సూచిస్తుందని మరియు నరకాసురుడిని శ్రీకృష్ణుడు సంహరించిన సందర్భంగా ఈ వేడుకలను చాలా గొప్పగా జరుపుకుంటారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ముందస్తుగా నిర్వహించి నటువంటి దీపావళి సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు.ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీ మహాలక్ష్మి మాత విగ్రహానికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు ఇళ్ళకు, వీధులకు దీపాలను అలంకరిస్తారని మరియు అన్ని మతాలవారు ఈ పండుగను జరుపుకోవడం ప్రత్యేకత అని వారు గుర్తు చేశారు.ప్రజలందరూ బాణా సంచా కాల్చి వేడుకలు జరుపుకోవడం ఒక ఆనవాయితిగా వస్తున్నదని నేటికీ ఆ ఆనవాయితి కొనసాగించడం హర్షించదగ్గ విషయం అయినప్పటికీ ప్రకృతి పరంగా కాలుష్యం చోటు చేసుకుంటుందని తెలిపారు.ఈ రోజున మిఠాయిలు పంచుకుంటారని గృహాలను దీపాలతో అలంకరించుకొని ఆనంద కోలహాలంతో

2లో

## 18న బీసీ బందును విజయవంతం చేయాలి

**-టీబీసీ జేసీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్**



**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 16 :** 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా 18 న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని టీ బీసీ జేఏ సి రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్ పిలుపు నిచ్చారు.గురువారం టీ బీసీ జేఏ సీ జిల్లా శాఖ ముద్రించిన వాల్ పోస్టర్లను అంబేద్కర్ విగ్రహం ముందర సంఘాల నేతల్తో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు కొండా లక్ష్మణ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం భాస్కర్,జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రకాష్,కార్యదర్శి శివ ప్రసాద్ ఉమ్మడి జిల్లా విద్యార్థి జేఏ సీ అధ్యక్షులు ధోనూరి భూమాచారి,మహిళా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, లీగల్ సెల్ అధ్యక్షులు కే.రఘునందన్ రెడ్డి,మనోహర్ పటేల్,బక్కశెట్టి లక్ష్మి, మీడియా కో ఆర్డినేటర్ కే.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ముందస్తు దీపావళి సంబరాలు

**మొదటి పేజీ తరువాయి...** భారతీయ సంస్కృతి ప్రతిబింబించేలా జగతిని జాగృతం చేసే విధంగా ఈ పండుగను చాలా గొప్పగా జరుపుకుంటారని చెప్పారు.ప్రజలందరూ ముఖ్యమైన విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని టపాసులను కాల్చడానికి దూరంగా ఉండాలని మరియు బాణాసంచాను కాల్చడంతో ప్రకృతిలో కాలుష్యం ఏర్పడుతుందని మరియు ప్రకృతి యొక్క విశిష్టత కోల్పోవడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ రోజున మహాలక్ష్మి మాతను పూజిస్తారని తెలుపుతూ చూడ చక్కటి దీపావళి వచ్చింది - ఆనందాన్ని తెచ్చింది దీపావళి, దీపావళి - శుభ దీపావళి నృత్యాలు ప్రధానంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నరకాసుని వధ నాటిక అద్యంతం ఆకట్టుకున్నది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఇవ్వండి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 16 :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని కాళేశ్వరం దేవస్థానం కమిటీ సభ్యుడు కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూంపల్లి రాజయ్య మంత్రి శ్రీధర్ బాబును కోరారు.ఈ మేరకు గురువారం హైదరాబాదు లో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి సర్పంచ్ పదవి గాని, ఎంపీటీసీగా అవకాశం ఇస్తే గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. దీనికి గాను తన పేరును పరిశీలిస్తానని హామీ ఇచ్చినట్లు రాజయ్య తెలిపారు. తనకు అవకాశం వస్తే కమాన్ పూర్ ప్రజలకు సేవ చేసే భాగ్యం కలుగుతుందని అలాగే కమాన్ పూర్ ప్రజలు ఆశీర్వదించాలని ఆయన అన్నారు.

## జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థిని



**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 16 :** జగిత్యాల పట్టణంలో నిర్వహించిన మండల స్థాయి ఎస్. జి. ఎఫ్ క్రీడలలో గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థిని వెన్య పటేల్ జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ఎస్ జి ఎఫ్ అధికారి చక్రధర్ రావు గురువారం తెలిపారు.పాఠశాల ప్రిన్సిపల్ అరుంధతి,డీన్ రామ్ దాసులు మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు లాంటివి తప్పకుండా ఉండాలని,విద్యార్థిని విద్యార్థులు మైదానాల్లో ఆడుకున్నప్పుడే వారిలో మానసిక భౌతిక వికాసం జరుగుతుందని అన్నారు.అదే ఉద్దేశంతో తమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులను క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సహిస్తున్నమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,బండి రాకేష్, రఫీక్,హేమలత,సృజన పలువురు విద్యార్థులను అభినందించారు.

# అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**మొదటి పేజీ తరువాయి...** సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిబంధనల మేరకు పట్టణంలో వార్డు సభలను నిర్వహించాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా వార్డు సభలను ఎలా నిర్వహిస్తారని అధికారులను ప్రశ్నించారు.ఎంపిక చేసిన అర్హులతో పాటు,అనర్హులుగా గుర్తించబడిన వారి వివరాలతో ఓ లిస్టు ఎందుకు విడుదల చేయలేదన్నారు. అధికారులు చేస్తున్న నిర్లక్ష్యం, అలసత్వంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని,గత రెండేళ్లుగా పట్టణంలోని ఇండ్లు లేని నిరుపేదలు అనేకసార్లు దరఖాస్తులు, వారికి ఇప్పటివరకు ఇండ్లను కేటాయించలేదని,2023 ఎన్నికల కంటే ముందు నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీలో 3500 మంది లబ్దిదారులకు కేటాయించిన ఇండ్లలో 1000 మంది లబ్దిదారుల కూడ నివసించడం లేదని, గతంలో కేటాయించిన ఇండ్ల లబ్దిదారుల్లో ఎవరైనా అలహాలు ఉంటే వారిని గుర్తించాలన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ సమయంలో స్థలాలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అధికార యంత్రాంగం కొందరి మెప్పు పొందడానికి నిబంధనలకు విరుద్ధంగా వార్డు సభలు నిర్వహించి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకవస్తున్నారని, దీంతో కాంగ్రెస్ కార్యకర్తలను, లబ్దిదారులను రోడ్డుకెక్కుతున్నారన్నారు. రెవెన్యూ, హౌసింగ్ శాఖల నుండి నివేదిక తెప్పించుకొని అర్హులను గుర్తించాలని, పట్టణంలోని అన్ని వార్డుల్లో మళ్లీ వార్డు సభలను నిర్వహించి నిజమైన లబ్దిదారులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. అనంతరం కమిషనర్ కు వినతిపత్రాన్ని అందించారు.

# పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో 24 గంటల అధునాతన వైద్య సేవలు

**మొదటి పేజీ తరువాయి...** స్త్రీలకు టిఫా అనే స్కానింగ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేశారని, గత మాసంలో 316 మందికి ఆరోగ్య శ్రీ సేవలు అందించి వారందరికి ప్రైవేటుకు ధీటుగా వైద్య సేవలు అందించామని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద మొత్తంలో ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించు కోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గారి సహకారంతో ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా జిల్లా ఆసుపత్రి మరియు మాత శిశు ఆసుపత్రి,పెద్దపల్లిలో అందించే సేవలను ఉపయోగించుకోవడం ద్వారా పెద్దపల్లి ప్రాంతంలోని సాధారణ ప్రజలకు సమిష్టిగా నెలకు సుమారు 7,04,10,000/- కోట్ల రూపాయలు ఆదా చేయడం జరుగుతుందని తెలిపారు.అలాగే గత సంవత్సరంతో పోలిస్తే డెలివరీ కేసులు గణనీయమైన పెరుగుదల ఉంది.ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కంటికి సంబంధించిన వైద్య సేవలు చేయడం జరుగుతుంది. నవజాతి శిశు కేంద్రం ద్వారా పుట్టిన పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుంది.భవిష్యత్తులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ప్రారంభిస్తాము, అలాగే 20 కోట్ల ఎక్విప్మెంట్ ఆర్డర్ పెడుతున్నాం. ఇందులో వెంటిలేటర్లు, ఎం ఆర్ ఐ సిటీ లాంటివి అందుబాటులో తెస్తాము.మరికొంత మంది రెగ్యులర్ డాక్టర్లను తెప్పిస్తున్నాం,మోకాళ్ళ మార్పిడి సర్జరీ చేయిస్తాము. ఏ ఒక్క పేషెంట్ కూడా అసంతృప్తితో ఇంటికి పోకూడదు. ఎలాంటి సమస్య ఉన్న సూపరింటెండెంట్ గారు అందుబాటులో ఉంటారు, ఆయనకు చెప్పండి మీ ప్రాబ్లం సాల్వ్ చేస్తారు. జవాబుదారీతనం తో మేము మా సిబ్బంది పని చేస్తారు, ఇప్పటికే పక్క జిల్లా ప్రజలు మన హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.అనంతరం కొత్తగా నిర్మితం అవుతున్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారులు,డాక్టర్స్ మరియు మార్కెట్ చైర్మన్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల18న జరిగే బంద్‌ను జయప్రదం చెయ్యండి

**-బీసీ సంఘాల నాయకుల పిలుపు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని), అక్టోబర్ 16 :** ఈ నెల 18న బీసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన 18 జరిగే రాష్ట్రవ్యాప్త బంధు పిలుపు మేరకు గురువారం మంథని పట్టణంలోని మంథని విద్యార్థి యువత కార్యాలయంలో బీసీ జేఏసీ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బీసీ నాయకుల ఆధ్వర్యంలో సన్నాక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ నాయకులు సంయుక్తంగా మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు అమలు కొరకు, చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని, పార్లమెంటులో బీసీ బిల్లును ఆమోదింప చేయాలని ఈ నెల 18న జరిగే రాష్ట్రవ్యాప్త బంద్ సందర్భంగా మంథని నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పాటు,మంథని పట్టణం లో కూడా బందును జయప్రదం చేయాలని ప్రజలను,స్థానిక వ్యాపారవేత్తలను కోరడం జరుగుతుందన్నారు. అనేక సంవత్సరాలుగా అనేక బీసీ సంఘాలు కొట్లాడుతున్నప్పటికీ నేడు కాంగ్రెస్ రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి జీవో నెంబర్ 9 అమలు చేయాలని గవర్నర్ వెంటనే బిల్లును ఆమోదించి రాష్ట్రపతికి పంపించాలని లేనిపక్షంలో ఇక్కడ జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం జరుగుతుందని కావున గవర్నర్ వెంటనే రాష్ట్రపతికి పంపించి ఆర్టికల్ 9లో చేర్చి బీసీ బిల్లును ఆమోదింప చేసుకోవడానికి ఇప్పటికైనా బీసీలందరూ రాజకీయాల కతీతంగా ఒక్కటై 18న జరిగేటువంటి రాష్ట్రవ్యాప్త బంధనం జయప్రదం చేస్తే ఖచ్చితంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు దిగిరాక తప్పదని కావున ఈ బంద్ ను జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరు బీసీల ఐక్యతను చాటి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమానికి బీసీ జేఏసీ నాయకుడు బెజ్జంకి డిగంబర్ అధ్యక్షత వహించగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రామ్ కుమార్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండ్ల సమ్మయ్య, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి గుండోజు ప్రవీణ్, బిఆర్ఎస్ నాయకుడు కనవేన శ్రీనివాస్ యాదవ్, బిజెపి పట్టణ మండల అధ్యక్షులు సబ్బని సంతోష్ వీరబోయిన రాజేందర్, సిపిఎం నాయకులు బూడిద గణేష్, గోరెంకల సురేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మంతెన చందు మాదిగ,మున్నూరు కాపు సంఘం డివిజన్ అధ్యక్షులు ఆకుల కిరణ్ పటేల్, దళిత హక్కుల పోరాట సమితి నాయకుడు బూడిద తిరుపతి, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మోదుంపురం విజయ్ కుమార్, మేరు సంఘం నాయకులు మాడిశెట్టి ప్రతాప్, రాయి వేణుగోపాల్, పద్మశాలి సంఘం నాయకుడు బత్తుల సత్యనారాయణ, సామాజికవేత్త ఇరుగురాల ప్రసాద్, ఐడీసీఎస్ అధ్యక్షుడు వెల్పుల సురేష్, ఎమ్మార్పీఎస్ నాయకుడు మంతెన లింగన్న పాల్గొన్నారు.

# కుక్కల సమస్యపై మున్సిపల్ కమిషనర్‌కు విన్నపం

**చురకలు ప్రతినిధి కోరుట్ల, అక్టోబర్ 16 :** కోరుట్ల పట్టణంలోని 32వ వార్డు ఐబి ఏరియా (డాక్ బంగ్లా పరిసరాలు)లో వీధి కుక్కల సంఖ్య గణనీయంగా పెరిగిందని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై మున్సిపల్ కమిషనర్ కి కాంగ్రెస్ నాయకుడు ఎం.ఏ. వసీం (జగిత్యాల జిల్లా కాంగ్రెస్ మైనారిటీ ఉపాధ్యక్షుడు, 32వ వార్డు



ఇన్‌చార్జ్) విన్నపం చేశారు. విన్నపం అనంతరం గురువారం మున్సిపల్ అధికారులు కొంతమంది కుక్కలను మాత్రమే పట్టుకున్నప్పటికీ, ఇంకా చాలాసంఖ్యలో కుక్కలు వీధుల్లో తిరుగుతున్నాయని ఆయన తెలిపారు. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, మిగిలిన కుక్కలను కూడా పట్టుకుని ప్రజల భద్రతను కాపాడాలని వసీం కోరారు.అదనంగా, ఆ వార్డులో రెండు కాలేజీలు, మూడు పాఠశాలలు ఉన్నాయని, వందలాది విద్యార్థులు ఈ మార్గం గుండా రాకపోకలు చేస్తున్నారని, వీధి కుక్కల భయంతో వారు ఇబ్బంది పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వసీం విజ్ఞప్తి చేశారు.

# గ్రామ అభివృద్ధి తలచి...తుమ్మల చెరువు గండి పుడ్చి

**-అధికారుల పర్యటన పరిశీలనకే పరిమితం**

**-అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గండికి మరమ్మతులు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆక్టోబర్ (16) :** ఎవరో వస్తారని ఎదురు చుసి నిరిక్షణ చెందబోకోయి అని శ్రీ శ్రీ చెప్పిన అలోచన విదానం నాన్ని అచరించి అభివృద్ధి చేసుకునేందుకు ముందుకు సాగిన గ్రామ అభివృద్ధి కమిటీ పలువురికీ ఆదర్శంగా నిలిచింది.జగిత్యాల జిల్లా ఇబ్రహింనట్నం మండలంలోని వేములకుర్తి గ్రామ శివారులోని తుమ్మలచెరువు కుంట అగష్టు నెలలో కురిసిన భారి వర్షలకు గండి పడటంతో రైతులకు తిర్వ ఇక్కట్లు కలిగాయి.ఈమేరకు అగష్టు నెలలో 29తేదిన చిన్న నిటిపారుదలశాఖ అదికారులు గండి పడ్డ ప్రాతంను అభివృద్ధి సభ్యులు, రైతులతో కలిసి పరిశీలించారు. సంబదిత శాఖ ఉన్నత అదికారులకు నివేదిక పంపి అభివృద్ధి పనులు చేసి మరమ్మతులు చేయిస్తామని అదికారులు హమి ఇచ్చారు.ఇప్పటికీ ఎలాంటి పనులు ముందుకు సాగక పోవటం తో గురువారం వేములకుర్తి గ్రామ అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించి వచ్చె ఖరిపు సాగుకు రైతులకు ఎలాంటి ఇక్కట్లు రావద్దనే నేపధ్యంలో యత్రాల సహయంతో గండి ప్రాతంకు మరమ్మతులు చేశారు.మెరం,పిచ్చి మెక్కలను అభివృద్ధి కమిటీ రుపాయల తో చేయించి అయాకట్టు రక్షణకు చర్యలను చెప్పట్టారు.ప్రస్తుతం గండి ప్రాతంకు మర్మతులు జరిగాయి.

**తుమ్మల చెరువు గండికి మరమ్మతులు**

**గుమ్మల గంగన్న గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ (వేములకుర్తి)**

తుమ్మల చెరువు ఆయకట్టు క్రింద ఉన్న పంటపొలాలకు సాగునీటి సౌకర్యం కోసం గ్రామ అభివృద్ధి కమిటీ సహకారంతో యత్రలతో వర్షకాలంలో గండి పడింది అదికారులు నామ మాత్రంగా పరిశిలించారు.ఎవరు స్పదిచక పోవటంతో ఖరిపులో రైతులు పంటలు వేసెందుకు సన్నద్ధం కాక ముందే అభివృద్ధి కమిటీ రుపాయలతో మరమ్మతులు చేశాం. కట్ట ప్రాంతంలో మెరం ,పిచ్చి మెక్కలను తోలగించాం.



# ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్గి ఉండాలి

**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 16 :** ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్గి ఉండాలని జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు.గురువారం పట్టణం లోని ఓల్డ్ హైస్కూల్లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థులు 18 సంవత్సరాలు దాటిన తరువాత డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని,కారులో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన కల్పించారు. అనంతరం టౌన్ ఎస్ఐ రవి కిరణ్ సూట్లాడుతూ విద్యార్థులు గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్ నుండి నుండి వచ్చిన లింకులు ఓపెన్ చేయవద్దని, విద్యార్థులు ఫోటోలు స్టేటస్లో గాని ఇంస్టాగ్రామ్లో గాని పోస్ట్ చేయకూడదని పోస్ట్ చేసిన పక్షంలో ఏఐ ద్వారా నర్సింగ్ చేసి బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉందని ఫోటోలు పోస్ట్ చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్,సిజియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యం

**-టిజిఎన్పిడిసిఎల్ ఎస్ఈ సుదర్శనం**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 16 :** రైతులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సేవలు అందిస్తున్నామని, వ్యవసాయ సర్వీసుల మంజూరు యుద్ధ ప్రాతిపదికన విడుదల చేస్తున్నామని జగిత్యాల సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ బి.సుదర్శనం అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో 2023లో 1913 రిలీజ్ చేయగా, 2024లో 2426 సర్వీసులను రిలీజ్ చేశామని, 2025 అక్టోబర్ 16 వరకు) 1552 రిలీజ్ చేసినట్లు తెలిపారు. పోల్లు, లైన్లు లేనటువంటి చోట ఒక నెలలో సర్వీస్ రిలీజ్ చేస్తున్నామని వివరించారు. ఓఆర్సి అమౌంట్ చెల్లించాల్సి ఉంటే 2 నెలలలో మంజూరు అవుతున్నాయని పేర్కొన్నారు.ప్రతి వారం,నెలల వారీగా ప్రత్యేకంగా వ్యవసాయ సర్వీసుల మంజూరు పై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నామన్నారు.స్టోర్లో కావాల్సిన మెటీరియల్ ముందే అందుబాటులో ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవడం వలనే ఎక్కడ మెటీరియల్ కొరత లేదని వివరించారు. ఎటువంటి మెటీరియల్ రైతులు కొనవద్దని, ఎవరు కూడా డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఎటువంటి ఇబ్బందులు ఏర్పడిన 1912 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల జారీలో మరింత పారదర్శకత తీసుకువచ్చామని, కొత్త కనెక్షన్ కొరకు నమోదు చేసుకున్నప్పటి నుంచి సర్వీస్ రిలీజ్ అయ్యే వరకూ ప్రతి దశలోనూ మొబైల్ నంబర్కు అప్డేట్ మెసేజ్లు తెలుగులో పంపిస్తున్నామన్నారు. ఈమెసేజ్ లో లింక్ కూడా పంపిస్తుండడంతో దానిని ఓపెన్ చేస్తే స్టేటస్ రిపోర్ట్ మొత్తం తెలిసేలా ఏర్పాట్లు చేశామన్నారు.మీ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్కు సంబంధించి,ఎస్టిమేట్ మంజూరు అయినదని, ఒక వేళా ఓఆర్సి చెల్లించేది ఉంటే దాని తాలూకు మొత్తం వివరాలు,డిమాండ్ నోటీస్,స్కెచ్, మంజూరైన మెటీరియల్స్ తదితర వివరాలు మెసేజ్ రూపకంగా వస్తుందని అన్నారు. అనంతరం మెటీరియల్ డ్రా, వర్క్ కంప్లీట్ ఆ తర్వాత సర్వీస్ కనెక్షన్ రిలీజ్ చేసి మెసేజ్ లను పంపిస్తారని, ఇలా ప్రతి దశలో మెసేజ్లు, టీజీఎన్పీ డీసీఎల్ కు చెందిన వెబ్ లింక్ కూడా పంపిస్తుండడంతో రైతులకు ఇబ్బందులు ఉండవన్నారు. రైతులకు ట్రాన్స్ఫార్మర్ల తరలింపులో ఎటువంటి ఇబ్బందులు కలగకుండ కొత్తగా వాహనాలను ఏర్పాటు చేశామని,ఎక్కడ ట్రాన్స్ఫార్మర్ చెడిపోయిందని తెలియగానే వెంటనే డిపార్ట్మెంట్ వాహనం వెళ్లి కొత్త ట్రాన్ఫర్మర్ను అక్కడ అమర్చుతారని తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా నిబద్ధతతో పని చేస్తున్నామని, ట్రాన్స్ఫార్మర్ల మరమత్తులు పెంచడానికి కొత్తగా ఎస్సీఎం షెడ్లు ఏర్పాటు చేశామని, తద్వారా త్వరితగతిన ట్రాన్సఫార్మర్ల మరమ్మత్తులు చేపట్టి రైతులకు అందించడం జరుగుతుందని, ఎక్కడ ఆలస్యం కాకుండా మరమ్మత్తు కేంద్రాలు ఎంతగానో దోహర పడుతున్నాయన్నారు.

## చిన్నారులకు అన్నప్రాసన



**చురకలు విలేకరి,జగిత్యాల, అక్టోబర్ 16 :** జగిత్యాల రూరల్ మండలంలోని పోలాస గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ మహా కార్యక్రమంలో మహిళలకు బంక్ ఫుడ్, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ రాజశ్రీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జంక్ ఫాస్ట్ ఫుడ్కు దూరంగా ఉండాలని సూచించారు.కిచెన్ గార్డెన్లపై అవగాహన కల్గి ఉండాలన్నారు.అనంతరం 5 మాసాలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణీలకు సీమంతం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు ఉష,గంగా లక్ష్మి,ప్రభ, మమత,శారద,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బంద్ను విజయవంతం చేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల,అక్టోబర్ 16 :** బిసి రిజర్వేషన్లు, బిసి హక్కుల పరిరక్షణకు ఈనెల 18న తలపెట్టిన తెలంగాణ బంద్ను విజయవంతం చేయాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ అన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు,బిసిల హక్కుల పరిరక్షణకు కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా తల పెట్టిన బిసి బంద్కు ప్రతి బిసి వర్గం స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బిసి జెఏసి ఆధ్వర్యంలో నిరసన



**చురకలు విలేకరి,జగిత్యాల,అక్టోబర్ 16 :** భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపు మేరకు బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం నాయకులు పట్టణంలోని తహసీల్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపిందని, కేంద్ర ప్రభుత్వం స్పందించి బిసి రిజర్వేషన్ల అమలుకు రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈనెల 18న తలపెట్టిన బిసి బంద్ ను అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మానాల కిషన్, నారాయణ, చిట్ల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలి



**చురకలు విలేకరి, రాయికల్, అక్టోబర్ 16 :** రాయికల్ పట్టణంలోని 11వ వార్డులో త్రాగునీరు సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నామని త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని వార్డు ప్రజలు మున్సిపల్ కమిషనర్ మనోహర్కు గురువారం వినతి పత్రాన్ని అందించారు.నూతన పైప్ లైన్ నిర్మాణం జరుగుతున్న దృశ్య తమ కాలనీలో నూతన పైపులైను వేసి నీటి సమస్యను పరిష్కరించాలని వివరించారు. కాలనీ త్రాగునీటి సమస్యను తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ 11వ వార్డు మాజీ కౌన్సిలర్ మ్యాకల అనురాధ రమేష్,వార్డు ప్రజలు శ్రీనివాస్,రజిత,కళావతి,రాజు,లత తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ లలో పోషణ మాస సంబరాలు

**-కేంద్రాలలో పౌష్టికాహారం పంపిణీ**
**-సామూహిక శ్రీమంతాలు, బలింతలకు అవగాహన కార్యక్రమాలు**
**-పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించేల సూచనలు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (16) :** నేటి ఆధునిక జీవన విధానంలో నాణ్యమైన పోషకాహారాన్ని తీసుకోవాలని వైద్యులు,ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.ఇక చిన్నారుల విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు.ఈ క్రమంలో మహిళా శిశు సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు,గర్భిణులు,బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నారు. ఇంటి వద్ద సమతుల ఆహారం అందించడంపై పేదరికం,కుటుంబ పరిస్థితులు, తదితర కారణాలతో తల్లిదండ్రులు తగిన శ్రద్ధ చూపడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీ పనులు చేస్తూ జీవనం గడిపే వారు అధికం. వీరికి పోషకాలపై అవగాహన ఉండడం లేదు. ఈ నేపథ్యంలో చిన్నారులు,గర్భిణులు, బాలింతలు పోషకాహార లోపాన్ని అధిగమించి సంపూర్ణ ఆరోగ్య సమాజం కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుంచి పోషణ మాహం 2025 పోషణ్ అభియాన్ పేరిట ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు శ్రీకారం చుట్టింది. పోషకాహార లోపంలేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో కార్యక్రమాలను రూపొందించారు. జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,ఫకిర్ కోండాపుర్, యామపుర్,వేములకుర్తి,బర్దిపుర్, ములరాంపుర్,ఎర్దండి, కోమటికోండా పుర్,వర్షకోండ, డబ్బ,అమ్మకపెట్, ఇబ్రహింపట్నం,కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలోని 32 అంగన్వాడీ కేంద్రలలో పోషణ మిస మహెూత్సవాలను అంగన్వాడీ టిచర్లు అక్టోబర్ 16 వరకు ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

**అంగన్వాడీ లో చేపట్టే కార్యక్రమాలు...**

శిశువు పుట్టినప్పటి నుంచి రెండేళ్ల వయస్సు వరకు వెయ్యి రోజుల ప్రణాళికలో భాగంగా వారి ఆరోగ్యం, సంరక్షణ,తల్లిపాల ప్రాధాన్యం, అనుబంధ పోషకాలు, ఎదుగుదలతో పాటు పర్యావరణ పరిరక్షణ, పిల్లల్లో ఊబకాయం నివారణకు యోగా వంటి అంశాలపై అవగాహన కల్పిస్తారు. ప్రజల భాగస్వామ్యం, వివిధ శాఖల సహకారంతో పోషణ పక్షోత్సవాలను నిర్వహిస్తున్నారు.

**విద్యకు ప్రాధాన్యం కల్గించేలా.....**

ఆరోగ్యంతో పాటు విద్య సూత్రం తో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ దశలో శిశువులకు విద్యపై ఆసక్తి కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.తల్లిదండ్రులకు విద్య ప్రాధాన్యం తెలిపి పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించేందుకు కృషి చేస్తున్నారు.ఈ మేరకు పక్షత్సవాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తు న్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు విద్యపై ఆసక్తి కల్పించేందుకు వినూత్న పద్ధతుల్లో చేపడుతున్న బోధన మార్గాలను తెలియజేస్తున్నారు.ఆట వస్తువులు, బొమ్మలు ఇతరత్రా మార్గాల ద్వారా వారికి విద్యపై ఆసక్తి కలిగేలా చర్యలు తీసుకుంటున్నారు.చిరు ప్రాయంలోనే పిల్లలకు విద్యపై ఆసక్తి కల్పించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాదులు వేయాలనే సంకల్పంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

**పోషన మాసం లో చిన్నారుల శు భ్రత పట్ల అవగాహన**

**శోభరాణి అంగన్వాడీ సుపర్ వైజర్ ఇబ్రహింపట్నం**

మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 16 నుంచి పోషణ పక్షం 2025 పోషణ్ అభియాన్ పేరిట ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు అక్టోబర్ 16 వరకు నిర్వహించలనే నేపధ్యంలో నెలరోజులుగా మండలం లో పోషకాహార లోపం,చిన్నారులకు వ్యక్తి గత పరిశుభ్రత,సాముహిక శ్రీ మంతాలు కార్యక్రమాలు ఇబ్రహిం పట్నం మండలం లోని అంగన్వాడీ కేంద్రలలో నిర్వహించాం.



# బిసి రిజర్వేషన్ల బంద్‌కు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

**-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 16 :** మాజీ సీఎం కేసిఆర్ ఆదేశాల మేరకు బిసి రిజర్వేషన్ల బంద్కు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు తెలిపిందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్‌లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి బిసి డిక్లరేషన్లో రాహుల్ గాంధీతో బిసి రిజర్వేషన్ల గురించి మాట్లాడించి రాజ్యాంగ సవరణ చేయకుండా,చట్టబద్ధత లేకుండా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రజలను మభ్య పెడుతుందన్నారు.అక్టోబర్ 18న బిసిజెఎసిఆధ్వర్యంలో తలపె ట్టిన బంద్కు మద్దతు తెలుపుతున్నా మన్నారు.బిసిల హక్కుల పరిరక్షణ కు శ్రమ మద్దతు ఎల్లప్పుడు ఉంటుం దని, బిసి వర్గాలను కాంగ్రెస్ పార్టీ పట్టించు కోలేదని,బలహీనవర్గాల ప్రజలకు మాజీ సీఎం కేసిఆర్ న్యాయం చేశారన్నారు .కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెం ట్లో రాజ్యాంగ సవరణ చేసి 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో నాయకులు గట్టు సతీష్,వొల్లెం మల్లేశం,ఆనంద్‌రావు,అనురాధ శ్రీనివాస్,చింత గంగాధర్,కిషన్, రాజేశ్వర్,సన్నిత్,దేవేందర్ నాయక్, సురేష్,ఆదిరెడ్డి,హరీష్ పాల్గొన్నారు.

# క్యాంపస్ ఈకో బజార్ పోస్టర్ ఆవిష్కరణ

**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 16 :** భారత ప్రభుత్వ పర్యావరణ అటవీ, వాతావరణ మార్పుల శాఖ సూచనల మేరకు నేషనల్ గ్రీన్ కార్పోరేషన్ తెలంగాణ వారి సహకారంతో పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ,పిజి కళాశాలలో నేడు క్యాంపస్ ఈకో బజార్ నిర్వహించనున్నారు. గురువారం క్యాంపస్ ఈకో బజార్ పోస్టర్ను



రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ యాద రామకృష్ణ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో పర్యావరణ విద్య అవగాహనకై, వివిధ పర్యావరణహిత వస్తువుల కార్యశాల, తయారీ, ప్రదర్శన మరియు అమ్మకం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత, వ్యాపార నైపుణ్యాలు, సమాచార నైపుణ్యాలు పెంపొందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లాలోని అన్ని కళాశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని, మరిన్ని వివరాలకై 8501864446 నంబర్కు సంప్రదించాలన్నారు.

# ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,అక్టోబర్ 16 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం శాఖపూర్ గ్రామానికి చెందిన తనుగుల శివకుమార్ 33, అనునతడు గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఫ్యాన్ కు నైలాన్ త్రాడుతో ఉరేసుకొనిఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.మృతుడు గత నాలుగు సంవత్సరాల క్రితం ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం వెళ్లి సంవత్సరం తర్వాత అనారోగ్య కారణంతో మతిస్థిమితం సరిగా లేక సొంత గ్రామానికి తిరిగి వచ్చాడని,ఇక్కడ అదే విధంగా మతిస్థిమితంతో ఆనారోగ్యం తో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటూ మందులు వాడుతున్నప్పటికి బాగు కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో స్లాబ్ కు ఉన్న ఫ్యాను ఉక్కు కు నైలాన్ త్రాడుతో ఉరివేసుకొని చనిపో యినట్లు మృతుని తల్లి ఇచ్చిన దరఖాస్తుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ఉమాసాగర్ తెలిపారు.

# సిపిఆర్ పై అవగాహన సదస్సు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,అక్టోబర్ 16 :** ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక మరణాలు గుండె జబ్బుతో వస్తున్నాయని అందుకు ప్రథమ చికిత్సగా ప్రతి ఒక్కరికి సిపిఆర్ పై అవగాహనా కలిగి ఉండాలని డిఎంఎచ్ఓ డా.ప్రమోద్ పేర్కొన్నారు.ఈ మేరకు సీపీఆర్ వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల సమావేశ మందిరంలో సిపిఆర్ పై అవగాహనా కల్పిస్తూ డాక్టర్ డిఎంఎచ్ఓ ప్రమోద్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాలు గుండె జబ్బుల నుంచి రక్షించుకువడానికి ప్రతి ఒక్కరూ సిపిఆర్ కార్డియో పల్మనరీ రీసెర్సిటేషన్ పై అవగాహన పెంచుకొని అత్యవసర సమయంలో మన తోటి వారికి సిపిఆర్ చేసి అంబులెన్స్ ద్వారా దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రాణాలు నిలబెట్టొచ్చని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి సరైనా పోషకాహారం తీసుకుంటూ ఉప్పును తగ్గించాలని,జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని, జీవనశైలి మార్పుల ద్వారానే వ్యాధులను అరికట్టవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివాని,ఎంపీడీఓ మహేశ్వర్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ ప్రతిభ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మీ సేవా సర్టిఫికేట్లు ఎప్పటికప్పుడు జారీ చేయాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**చురకలు విలేకరి,గొల్లపల్లి,అక్టోబర్ 16 :** మీసేవా సర్టిఫికేట్లు ఎప్పటికప్పుడు జారీ చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.గురువారం గొల్లపల్లి మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా భూభారతి రెవెన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి దరఖాస్తులను పరిష్కరించాల న్నారు. మీసేవా సర్టిఫికేట్లను పెండింగ్లో ఉంచకుండా ఎప్పటికప్పుడు జారీ చేయాలని సూచించారు.అనంతరం పలు రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బగిత్యాల ఆర్డివో మధుసూదన్,తహసీల్దార్ ఎండి.మాజీద్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్మీ గణపతి ఆలయ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రిక విడుదల



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ అక్టోబర్ 16 :** 22ఏళ్ల కింద అలుగునూర్ గ్రామంలో స్వయంభువుగా వెలసిన లక్ష్మీగణపతికి ఆలయాన్ని నిర్మించి,త్వరలో ప్రారంభించబోతున్నట్లు ఆలయ చైర్మన్ కంది అశోక్ రెడ్డి తెలిపారు. గురువారం ఆలయ ప్రారంభోత్సవానికి సంబంధించిన పోస్టర్ ను ఆలయకమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులతో కలిసి ఆవిష్కరించారు.నవంబర్ 6వ తేదీన శాంతి మంత్రపఠనం,కంకణధారణ, కలశ పూజ,గణపతి పూజ,దీక్ష వస్త్రధారణ, యాగశాల ప్రవేశం,అఖండ దీపస్థాపన,అంకురారోహణ,నాంది సమారాధన,యాగశాల సంస్కారం, నవగ్రహ,వాస్తు,యోగిని మాతృక, క్షేత్రపాలక మండప ఆరాధనలు, శోడశ కలశపూజ,7న స్థాపితా దేవత పూజ హవనములు,మహా స్నపనం, సామూహిక కుంకుమార్చన, ధాన్యాధివాసం,పుష్యదివాసం, ఫలాదివాసం,శయ్యాదివాసం,8న యంత్ర ప్రతిష్ట,కలశపూజ,గణపతి పూజ,గర్భగుడి ప్రవేశం,గ్రామ ప్రతిష్ట, వాస్తుబలి,యోగి బలి,మాతృక బలి, తదితర కార్యక్రమాలు ఉంటాయని పురోహితులు శంతన్ శర్మ తెలిపారు. అలాగే 5వ తేదీన మధ్యాహ్నం సిద్దిబుద్ధి సహిత లక్ష్మీగణపతి ఉత్సవమూర్తుల ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఉత్సవాలను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

**దాతలు ముందుకురావాలి..**

స్వయంభూ లక్ష్మీగణపతి ఆలయ నిర్మాణానికి సహకరించేందుకు దాతలు ముందుకు వచ్చి, స్వామివారి కృపకు పాత్రులు కావాలని చైర్మన్ కంది అశోక్ రెడ్డి కోరారు. ఎంతో మహిమ కలిగిన గణపతి ఆలయ నిర్మాణంలో ఇప్పటికే ఎంతో దాతలు వారివంతు ఆర్థిక సాయం అందించి ఆలయ నిర్మాణంలో పాలు పంచుకున్నారని తెలిపారు. ఆలయ ట్రస్టు సభ్యులు, భక్తులు కంది లక్ష్మీనారాయణరెడ్డి, సింగిరెడ్డి స్వామి రెడ్డి, కంది రాంచంద్రారెడ్డి, జాప రవీందర్ రెడ్డి, ఎర్రం అనంతరెడ్డి, జాప నాగరాజు, సింగిరెడ్డి జీవన్ రెడ్డి, కాసం సంపత్ రెడ్డి, కంది శ్యాంసుందర్ రెడ్డి, లింగారెడ్డి, నర్సయ్య, శ్రీనివాస్, మహేష్, లక్ష్మారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సురేందర్, మహేందర్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తాం

**-ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్**

**-నలుగురు వాలంటీర్లకు యాదవ్ ట్రస్ట్ గౌరవ వేతనం**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి),అక్టోబర్ 16 :** యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకుంది.పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఎలాంటి వేతనం లేకుండా స్వచ్ఛందంగా సేవలందిస్తున్న నలుగురు వాలంటీర్లకు గౌరవ వేతనం అందించే కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది.వారి అంకితభావాన్ని గుర్తించి,ట్రస్ట్ ఒక్కొక్కరికి రూ.4,500 చొప్పున మొత్తం రూ.18వేల ఆర్థిక సహాయం అందించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ హాజరయ్యారు. వాలంటీర్ల సేవలను వారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ ప్రజా సేవలో వాలంటీర్లు చూపుతున్న అంకితభావం నిజంగా ప్రశంసనీయం .సమాజానికి నిస్వార్థంగా సేవ చేస్తున్న వారికి తోడుగా నిలబడడం మనందరి బాధ్యత.వారి సేవలకు ప్రోత్సాహంగానే ఈ చిన్న సహాయాన్ని అందించామని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా, ముఖ్యంగా ఆరోగ్య, విద్యా రంగాల్లో కొనసాగించే సంకల్పాన్ని ఆయన వ్యక్తం చేశారు.ఈ గౌరవ వేతన కార్యక్రమంలో సహకరించిన గంట రాములు యాదవ్,మేకల మల్లేశం యాదవ్‌తో పాటు సందనవేని రాజేందర్ యాదవ్, గొడుగు రాజకుమార్ యాదవ్‌లకు ట్రస్ట్ తరపున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్,ట్రస్టీలు బత్తిని లక్ష్మణ్ యాదవ్,మేకల కొమురయ్య యాదవ్, మల్లెత్తుల నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### బిసి జెఎసి తలపెట్టిన 'బంద్ ఫర్ జస్టిస్'

# రాష్ట్ర బంద్‌కు ఏఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు

**-బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా ఉన్న ఎన్డీయేను గద్దె దింపాలి**

**-ఏఐవైఎఫ్ రాష్ట్ర రాష్ట్ర సహాయ కార్యదర్శి బావండ్లపల్లి యుగేందర్**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 16 :** బిసి రిజర్వేషన్ల సాధనకు వివిధ బిసి సంఘాలతో ఏర్పడిన 'బిసి ఐక్య కార్యాచరణ కమిటీ'-(బిసి జెఎసి) 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఈ నెల 18 నతలపెట్టిన రాష్ట్ర బంద్‌కు అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని,బంద్‌లో ప్రత్యక్షంగా రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొంటామని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సహాయ,కార్యదర్శి బావండ్లపల్లి.యుగేంధర్ తెలిపారు.ఈ సందర్భంగాల మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు,స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద నిన్న హైకోర్టు స్టే విధించడంతో,రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచి పోయాయి.దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు,కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన, సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. బీజేపీ కులతత్వ,మనువాద పార్టీ అయినందున ,కుల వ్యవస్థ,అసమానతలు ఉండాలని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,మహిళలకు రావాల్సిన హక్కులన్నింటినీ కాలరాసున్నదని ధ్వజమెత్తారు.బీసీల పట్ల బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదివ షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల(ఈడబ్ల్యూ ఎస్) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాల పరిమితి లోగా ఆమోదం లభించకపోతే, నోటిపై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు. రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదన్నారు.కేంద్రంలో అధికారంలో బీజేపీ ఉండడంవల్లనే ఈ రోజు ఈ రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడిందని, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలో,కేంద్రంలో బీజేపీని భూస్థాపితం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి చెంచాల మురళి మాడిశెట్టి అరవింద్ శ్రవణ్ రాజ్ సమన్ మనోహర్ కసిరెడ్డి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వేధింపులకు గురి చేస్తే షీ టీంకు తెలియజేయాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 16 :** వేధింపులకు గురి చేస్తే షీ టీంకు తెలియజేయాలి అని షీ టీం ఎస్సై లావణ్య అన్నారు.గురువారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు,పెద్దపెల్లి,మొగలపురలోని గవర్నమెంట్ గర్ల్స్ జూనియర్ కాలేజీ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జి ఎస్సై లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్,ఎవరైనా చెడుగా మాట్లాడిన,ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలాని,మరియు వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు.ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని,ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని,అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే,బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని,సోషల్ మీడియా ప్రభావం వలన జరిగే ఇన్సిడెన్స్ గురించి, తల్లి దండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు మౌనిక,సురేష్,స్నేహలత మరియు ప్రిన్సిపాల్ రవీందర్ గారు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మీడియా ముసుగులో బెదిరింపులకు పాల్పడుతున్న రిపోర్టర్లపై కేసు నమోదు

**-ఒకరి రిమాండ్...పరారీలో మరొక్కరు..**

**-మీడియా ముసుగులో బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు...**

**-సీఐ వీరప్రసాద్**

**చురకలు ప్రతినిధి వేములవాడ అక్టోబర్ 16 :** మీడియా ముసుగులో బ్లాక్మెయిలింగ్ పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ హెచ్చరించారు. జర్నలిస్టుల ముసుగులో వేధిస్తున్న ఇద్దరి పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. వివరాల్లోకి వెళితే వేములవాడ పట్టణం అగ్రహారం గ్రామానికి చెందిన బొమ్మేల మహిపాల్ అనే వ్యక్తి వృత్తి పరంగా ఒగ్గు కళాకారుడు.గంగాదేవిని పూజిస్తూ,సపుడలమ్మ పూజలు చేస్తూ,మూలికల వైద్యం ద్వారా జీవనోపాధి పొందుతున్నాడు. వేములవాడ పట్టణానికి చెందిన తొగరి కరుణాకర్ అనే వ్యక్తి జర్నలిస్ట్ ముసుగులో ఈనెల 11 న మహిపాల్‌కు ఫోన్ చేసి నువ్వు వేములవాడకు రావాలని రాకపోతే నీపై సి.సి.ఎస్. పోలీసులకు ఫిర్యాదు చేస్తా అని బెదిరించాడు. మహిపాల్ వేములవాడకు వచ్చి కరుణాకర్‌ను కలుసుకోని ఏ విషయం పై నాపై పిర్యాదు చేస్తావు అని కరుణాకర్ ని అడుగగా పొంతన లేని సమాధానాలు చెప్పడమే కాకుండా నీ గురించి నీ భార్య పిల్లల గురించి మా పేపర్ లో రాస్తా అని బెదిరించాడు.మరుసటి రోజు కరుణాకర్ మరోసారి ఫోన్ చేసి,నువ్వు ఒకరిని మోసం చేశావని మా పేపర్‌లో రాయమని వాళ్ళు వచ్చి చెప్పారని, రాయకుండా ఉండాలంటే నాకు మరియు నా పేపర్‌లో క్రైమ్ రిపోర్టర్‌గా ఉన్న రాజుకి 30 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు.భయభ్రాంతులకు గురైన మహిపాల్ ఈ నెల 14 సాయంత్రం ఫోన్‌పే ద్వారా 10 పంపించాడు. అయినప్పటికీ వారు మరో 20 వేలు ఇవ్వాలని మళ్లీ బెదిరించారు.ఈసంఘటనపై బాధితుడు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కరుణాకర్, రాజు అనే ఇద్దరిపై ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి తోగరి కరుణాకర్ ను రిమాండ్ కు తరలించడం జరిగింది . రాజు అనే వ్యక్తి పరారీలో ఉన్నాడనీ తెలిపారు.కరుణాకర్, రాజులకు సంబంధించిన బాధితులు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని,మీడియా ముసుగులో బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ వీర ప్రసాద్ హెచ్చరించారు.

# డిసిసి పీఠం కోసం అభిప్రాయ సేకరణ

**-హాజరైన కాంగ్రెస్ శ్రేణులు**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, అక్టోబర్ 16 :** సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమ నిర్వహణ ద్వారా దేశంలో కాంగ్రెస్ పార్టీ నూతన ఒరవడిని తీసుకొచ్చిందని కర్ణాటక రాష్ట్ర హంగల్ శాసనసభ్యుడు మానే శ్రీనివాస్ అన్నారు.గురువారం రోజున హుజురాబాద్ పట్టణంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి మాన కొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ,టీపీసీసీ ఉపాధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ,టీపీసీసి పరిశీలకులు మ్యాడం బాలకృష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. జిల్లా అధ్యక్షుల ఎంపికను వార్డు,గ్రామం,మండల, నియోజక వర్గ స్థాయి నాయకుల అభిప్రాయాలు తీసుకొని చేస్తున్నామని, దేశంలోనీ ఐదు రాష్ట్రాల్లో పూర్తి చేసుకొని దక్షిణ భారతదేశంలోనీ తెలంగాణకు ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చామని తెలిపారు. జిల్లాల వారిగా పరిశీలకులు నాయకుల అభిప్రాయాలు తీసుకుంటున్నామని, తద్వారా ప్రజల మధ్య ప్రజలతో మమేకమయ్యే నాయకులకు అవకాశం దక్కుతుందని, రాబోయే రోజుల్లో మండల స్థాయిలో కూడా ఇదే పద్దతిలో ఎన్నుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ల అమలు బాధ్యత కేంద్రానిదే

**-18న జరిగే బంద్‌కు టీజేఏస్ తెలంగాణ జన సమితి మద్దతు**

**-సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు**



**చురకలు ప్రతినిధి,హుజురాబాద్, అక్టోబర్ 16 :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు నోచుకోకపోవ డానికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు వెల్లడించారు.గురువారం అయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి వారి పదవులకు రాజీనామా చేయాలని అయన డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన సర్వే నిర్వహించి,బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదని అయన ఆవేదన వ్యక్తం చేసారు.శాసనసభలో బిసి బిల్లును అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పట్ల బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే 9 షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి,ఆ ప్రక్రియను పూర్తి చేయాలని,రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు.బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.బిసి బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించి రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు.

**బంద్‌కు సంపూర్ణ మద్దతు**

బిసి రిజర్వేషన్ల సాధనకు బిసి సంఘాలతో ఏర్పడిన 'బిసి ఐక్య కార్యాచరణ కమిటీ 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ మద్దతు టిజెఎస్ తరపున ఇస్తున్నట్లు టిజెస్ ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు వెల్లడించారు. ఈ బంద్‌కు ప్రజాస్వామిక వాదులంతా రాజకీయ పార్టీలకు అతీతంగా మద్దతు ఇవ్వాలని అయన పిలుపునిచ్చారు.

# కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలి..మద్దతు ధర పొందాలి

**-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**-కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అదనపు కలెక్టర్,సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ స్వరూప రెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 16 :** రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్, పెద్దబోనాల, సర్దాపూర్ లోని ఏఎంసీలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. దళారులకు అడ్డుకట్ట వేసేందుకు, రైతులకు మద్దతు ధర అందించేందుకు ఈసారి ముందుగానే పీఏసీఎస్, ఐకేపీ, డీసీఎంఎస్, మెప్మా ఆద్వర్యంలో మొత్తం 231 కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని సూచించారు.ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2389, కామన్ రకానికి రూ.2369 నిర్ణయించిదని వెల్లడించారు. రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలని తెలిపారు. జిల్లాలోని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులకు ధాన్యం విక్రయించవద్దని కోరారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నంపై అనుచిత పోస్టులు పెట్టిన బీఆర్ఎస్ నేతలపై ఫిర్యాదు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 16 :** సోషల్ మీడియాలో మంత్రి పొన్నం ప్రభాకర్ పై సోషల్ మీడియా ఇంస్టాగ్రామ్ ఫేస్బుక్లో అనుచిత వాక్యాలు చేస్తూ వీడియోలు చేస్తూ పెట్టిన బిఆర్ఎస్ మహిళా నాయకురాలు గీతారెడ్డి, రఘువీర్ రాథోడ్ పై కట్టమైన చర్యలు తీసుకోవాలని కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సిఐ ని అబ్దుల్ రెహమాన్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆధ్వర్యంలో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది అబ్దుల్ రహ్మాన్తో పాటు జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి ఎస్సీసెల్ టౌన్ ప్రెసిడెంట్ లింగంపల్లి బాబు యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహమ్మద్ అమీర్ శ్రీపురం మనోజ్ చావజిల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు

# మట్టిలో మాణిక్యాలు తీయడమే నా ధ్యేయం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 16 :** మట్టిలో మాణిక్యాలు తీయడమే తమ ధ్యేయం అని బిట్ బిట్ డాన్స్ అకాడమీ అధ్యక్షుడు ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ పులిపాక దేవా అన్నారు. ఇటీవల బిట్ బిట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అవార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను డ్యాన్స్ మాస్టర్ గా వేలాదిమందికి గురువుగా ఉండి మెలుకు వాళ్లను నేర్పడం జరిగిందని ఆయన అన్నారు.ప్రస్తుతం ఎందరో వెండితెరలతో పాటు జబ్బర్దస్త్ లో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు తమ డ్యాన్స్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని గోదావరిఖని సెంటినరీ కాలనీ కమాన్‌పూర్ బసంతనగర్ ఎన్టిపిసి పెద్దపల్లి తదిత ప్రాంతాల్లో చిన్నారులకు ఇప్పటికి కూడా డాన్స్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు.తమ సంస్థ అయిన బిట్ బిట్ డాన్స్ అకాడమీ ద్వారా ఎందరినో గుర్తించి వారికి అవార్డులు ఇవ్వడం జరిగిందని ప్రముఖుల చేతులుగా వారిని గుర్తించి ఇవ్వడం జరిగిందని అన్నారు.తమకు అన్ని విధాల కరీంనగర్ లో సహకరించిన కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు సహకరిస్తున్న దాసరి రామస్వామికి, మేకల శ్రీధర్ యాదవ్‌కు గౌడ సంఘం అధ్యక్షులు పరశురామ్ గౌడ్‌కు,సంధ్యా గౌడ్‌కు,సీనియర్ జర్నలిస్ట్ జబ్బర్ ఖాన్‌కుతోపాటు తన తోటి డ్యాన్స్ మాస్టర్లు తమకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు.

# గెజిటెడ్ అధికారుల భవనానికి భూమి కేటాయించండి

**-జిల్లా అధ్యక్షుడు తూము రవీందర్ పటేల్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 16 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గెజిటెడ్ అధికారుల సంఘం కు భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ గురువారం పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు పెద్దపల్లి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు తూము రవీందర్ పటేల్ వినతిపత్రం అందజేశారు.స్థలం కేటాయించి ప్రభుత్వపరంగా నిధులు విడుదల చేయాలని అవినీతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లింకల బ్రహ్మానందరెడ్డి కోశాధికారి కరుణాకర్ అసోసియేట్ అధ్యక్షుడు కే అలివేణి ఉపాధ్యక్షుడు సాజిద్ అలీ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి విలువిద్య పోటీలకు ఎంపిక



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 16 :** కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన ఎం శ్రీ నిత్య ఎం మిథాలీ లు రాష్ట్రస్థాయి విలువిద్య పోటీలకు ఎంపికయ్యారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ని ట్రినిటీ కళాశాలలో 8వ తరగతి విద్యను అభ్యసించుచున్న ఎం శ్రీ నిత్య రెండో స్థానం లో రాగా ఆరో తరగతి విద్య అభ్యసించుచున్న మిథాలీ మూడో స్థానంలో రాగా వీరు ఇద్దరూ అండర్ 14 విలువిద్య రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పెద్దపల్లి జిల్లా స్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో అండర్ 14 విలువిద్య పోటీలు రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ రాణి రుద్రమ దేవి క్రీడమైదానంలో నిర్వహించడం జరిగింది. ఇందులో దాదాపు 100 మంది బాల బాలికలు పాల్గొన్నారు. ఇండియన్ రికరు మరియు కంపౌండ్ వివిధ విభాగాల భాగంలో చిన్నారులు పాల్గొనడం జరిగింది. కమాన్ పూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న రమేష్ యొక్క కూతుర్లు ప్రతిభ కనబరిచి అండర్ 14 విలువిద్య పోటీల్లో రెండు మరియు మూడు స్థానాలను సాధించారు. దీంతో వీరు రానున్న రోజుల్లో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శ్రీ నిత్య మరియు మిథాలీలను పలువురు అభినందించారు.

# శత శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి

**-జిల్లా పంచాయితీ అధికారి మదన్ మోహన్**



**చురకలు విలేకరి, రాయికల్, అక్టోబర్ 16 :** ప్రతి గ్రామంలో శత శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని జిల్లా పంచాయతి అధికారి మదన్ మోహన్ అన్నారు.గురువారం రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గతంలో ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులపై సోషల్ ఆడిట్ ఉంటుందని ఆ దిశగా రికార్డులన్నీ సిద్ధం చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులు ఇండ్లను త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులు సూచనలు అందించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన వారికి బిల్లుల మంజూరులో జాప్యం లేకుండా బిల్లులు వచ్చేలా చూడాలన్నారు.ఇంటి పన్ను వసూళ్ళు, పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నీటి నిలువతో దోమలు వృద్ధి చెందుతాయని నీరు నిలువ ఉండకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బింగి చిరంజీవి,విజిలెన్స్ అధికారి దేవేందర్,మండల పంచాయతీ అధికారి కె. సుష్మ గారు,ఏపీవో దివ్య,హౌసింగ్ ఏఈ తిరుమల, పంచాయతి కార్యదర్శులు,ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేష్టం : ఐసిడిఎస్ సిడిపిఓ వాణిశ్రీ

**చురకలు విలేకరి,జగిత్యాల అక్టోబర్ 16 :** తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేష్ఠం , పుట్టిన బిడ్డకు వెంటనే తల్లి యొక్క ముర్రు పాలను త్రాగించాలి అని సి డి పి ఓ వాణిశ్రీ అన్నారు. గురువారం పోషణ మాసోత్సవాల ముగింపు వేడుకలు ధర్మపురి ఐ సీ డి ఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ బి వాణిశ్రీ ఆధ్వర్యంలో బుగ్గారం సెక్టార్ లోని చిన్నాపూర్ అంగన్వాడి సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ చిన్నారులకు అన్న ప్రసన్న, అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. అనంతరం సిడిపిఓ వాణిశ్రీ మాట్లాడుతూ గర్భిణీలు పాలిచ్చే తల్లులకు, తల్లిపాల విశిష్టత అనుబంధ పోషకాహారం, రక్తహీనత, మై ప్లేట్ ఫర్ ది డే వంటి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. అంగన్వాడీల ద్వారా అందిస్తున్న సేవల గురించి వివరిస్తూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ప్రీస్కూల్ విద్య దాని ప్రాముఖ్యత గురించి తెలిపారు. ప్రీ స్కూల్ నమోదు శాతాన్ని పెంచడానికి తగు మార్గదర్శకాలు తెలపడం జరిగినది. రక్తహీనత నీ నివారించి ఆరోగ్యమైన సమాజాన్ని నిర్మించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ సీడిపిఓ మౌనిక, సెక్టార్ సూపర్వైజర్ విజయలక్ష్మి , అంగన్వాడీ టీచర్స్, తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ జిల్లాలో టీఆర్పీ ముఖ్య నాయకుల సమావేశం

**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 16 :** కరీంనగర్ జిల్లా కేంద్రంలో టీఆర్పీ పార్టీ ముఖ్య నాయ కుల శమావేశం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా హాజరై మాట్లాడుతూ టిఆర్పి పార్టీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల హక్కుల కోసం పుట్టిన పార్టీ టీఆర్పీ పార్టీ అని తెలిపారు.గతంలో అగ్రవర్ణ నేతల చేతిలో సామాన్య వర్గాలు ఎన్నో సార్లు మోసపోయాయని,ఇకపై రాజకీయ అధికారం సామాన్యుల చేతుల్లో ఉండాలన్న లక్ష్యంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారు స్థాపించారన్నారు.త్వరలోనే కరీంనగర్ జిల్లాలో టిఆర్పి జెండా ఎగురవేయడంతో పాటు,జిల్లా కార్యాలయం ప్రారంభం కాబోతుందని అన్నారు.యధావిధిగా అదే రోజు మల్లన్న ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండి మన పార్టీలోకి చేరికలు కుదా వుంటాయని,స్పష్టం చేశారు.మండలాల లో ఉన్న నాయకులు గ్రామాగ్రామానికి పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్తూనే సామాజిక న్యాయం సాధన దిశగా కృషి చేయాలని పార్టీని గ్రామ స్థాయి వరకు బలోపేతం చేయాలని తెలియజేసారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీల హక్కుల, సామాజిక న్యాయం,మరియు ప్రజల ఆత్మగౌరవం కోసం తీన్మార్ మల్లన్నతో కలసి పనిచేయాలని ప్రతి ఒక్కరు పార్టీకి సైనికుడిగా పని చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. త్వరలో కరీంనగర్ జిల్లాలో నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేసే విధంగా అందరూ కలిసి కష్టపడాలని అభిప్రాయ పడ్డారు.ఈ కార్యక్రమంలో టిఆర్పీ నాయకులు శివరాత్రి మోహన్, భత్యూరి మధు, దురుశెట్టి చెందు, మంతెన శ్రీకాంత్, ఒర్సు రాజు, మొహమ్మద్ సులేమాన్, షేక్ చాంద్ పాషా, మొహమ్మద్ మహబూబ్ అలీ, దారముల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఏడు గ్రామాలలో ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 16 :** ఎల్లారెడ్డిపేట మండలంలో ఏడు వడ్ల కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేర బేగం గురువారం ప్రారంభించారు.మహిళా సంఘాలను ప్రోత్సహించే ఉద్దేశంతోనే మహిళా సంఘాలకి వడ్ల కొనుగోలు కేంద్రాలను అప్పగించడం జరిగిందన్నారు. మహిళలకు సూపర్ మార్కెట్లు పెట్రోల్ బంకులు యూరియా సెంటర్ లను నడిపించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు ఈ అవకాశాన్ని మహిళలు ఉపయోగించుకొని కోటీశ్వరులుగా కావాలని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఐకెపి ఇన్చార్జి ఏపిఎం లక్ష్మణ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ డైరెక్టర్లు గణపతి చెట్టుపల్లి బాలయ్య గుల్లపల్లి లక్ష్మారెడ్డి కిష్టారెడ్డి నాయకులు ఎస్ కే సాహెబ్ కొండాపురం శ్రీనివాసరెడ్డి చేపూరి రాజేశం కల్లూరు బాపురెడ్డి ముక్క శంకర్ సిరిసిల్ల సురేష్ సోనవేన్ రాజయ్య మందాటి దేవేందర్ భూమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్టు



**చురకలు విలేకరి, ధర్మపురి,అక్టోబర్ 16 :** ధర్మపురి పట్టణానికి చెందిన చొప్పరి పృథ్వీరాజ్ అనే వ్యక్తి గంజాయి సరఫరా చేస్తున్నాడనే పక్కా సమాచారంతో గురువారం ధర్మపురి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 103 గ్రాముల గంజాయి,ఓ మొబైల్ ఫోన్ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ధర్మపురి ఎస్ఐ ఉదయ్ కుమార్ తెలిపారు. గంజాయి విక్రయించినా,సరఫరా చేసినా లేదా సేవించిన చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

## ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

**చురకలు విలేకరి, మెట్పల్లి,అక్టోబర్ 16 :** మెట్ పల్లి మండలం మెట్ల చిట్టాపూర్ గ్రామంలో వివాహిత ఎక్కలదేవి మాధురి(22) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మెట్పల్లి ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మెట్లచిట్టాపూర్ గ్రామానికి చెందిన ఎక్కలదేవి మాధురి అదే గ్రామానికి చెందిన ఎక్కలదేవి రవి అనే వ్యక్తిని ప్రేమించి వివాహం చేసుకుంది. వివాహం జరిగిన కొద్దిరోజుల నుండే భర్త, అత్త మామలు మాధురిని వేధింపులకు గురి చేసే వారని, బుధవారం రాత్రి మాధురి తన నివాసంలో ఉరి వేసుకుని అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి తల్లి ఎర్ర లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, తహసీల్దార్ సమక్షంలో శవ పంచనామా నిర్వహించి మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన డాక్టర్ల బృందంతో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని మృతురాలి తల్లిదండ్రులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా మచ్చ ప్రభాకర్ రావు జయంతి వేడుకలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 16 :** తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు స్వర్గీయ మచ్చ ప్రభాకర్ రావు జయంతి వేడుకలు జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు మెతుకు సత్యం ఆధ్వర్యంలో కరీంనగర్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. మచ్చ ప్రభాకర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా పద్మశాలి, చేనేత సంఘం నాయకులు నివాళు లర్పించారు. ప్రభాకర్ రావు పద్మశాలి సంఘ బలోపితానికి, ఐక్యత కోసం రాష్ట్రవ్యాప్తంగా కమిటీలను ఏర్పాటు చేసి హైదరాబాదులో పెద్ద ఎత్తున పద్మశాలి శంఖారావం సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. వందలాది చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించారని గుర్తు చేశారు. వారు రెవెన్యూ డిపార్ట్మెంట్లో ఉద్యోగం చేస్తూనే ఎందరినో చైతన్యవంతులను చేసి చేయూతను అందించాడని కొనియాడారు. వారు మన మధ్యలో లేకపోవడం బాధాకరమని అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మెతుకు సత్యం, గౌరవ అధ్యక్షులు వాసాల రమేష్, సంఘ నాయకులు వృద్ధులకు, వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీపీ పోల్దాల కృష్ణహరి, మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు గుడిమల్ల శ్రీకాంత్, సీనియర్ పాత్రికేయులు కొండ లక్ష్మణ్, జిల్లా ప్రచార కార్యదర్శి మార్త ప్రకాష్, ఉపాధ్యక్షులు జక్కని ప్రభాకర్, వేముల విష్ణుమూర్తి, దికొండ లక్ష్మీనారాయణ, స్వర్గం నర్సయ్య, వేముల చంద్రశేఖర్, జిల్లా నాయకులు లెక్కల వేణుగోపాల్, వంగర ఆంజనేయులు, వంగర ఆనందం, మెతుకు కృష్ణ చైతన్య, వంగర రవీందర్, మెతుకు గోపికృష్ణ, నర్సప్ప, మెతుకు వంశీకృష్ణ, ఆదర్శ చేనేత సహకార సంఘం అధ్యక్షులు శ్రీపతి వెంకటేశం, మునీందర్, శేఖర్, శ్రీనివాస్ వివిధ మండలాలకు చెందిన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పోలీసులకు కంటి పరీక్షలతో పాటు అత్యవసర సీపీఆర్ శిక్షణ

**-ఫస్ట్ రెస్పాండర్‌గా పోలీసులు ప్రాణాలు రక్షించాలి**
**-కరీంనగర్ సీపీ గౌష్ ఆలం**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 16 :** గుండెపోటు వంటి అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడేందుకు అవలంబించాల్సిన సీపీఆర్ (కార్డియో పల్మనరీ రెసిసికేషన్) పద్ధతిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం అన్నారు. ఈనెల 13 నుండి 17 వరకు జరుగుతున్న సీపీఆర్ అవగాహన వారోత్సవాలలో భాగంగా గురువారం కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ నందు పోలీసు అధికారులకు, సిబ్బందికి కంటి పరీక్షలతో పాటు సీపీఆర్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**ముఖ్య అంశాలు :**

సమాజంలో లి'ఫస్ట్ రెస్పాండర్'లిగా పోలీసులు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటారని సీపీ తెలిపారు. ముఖ్యంగా బ్లూ కోల్ట్స్ అధికారులు వెంటనే స్పందించి సీపీఆర్ చేసినట్లయితే ప్రాణాలను రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఈ మధ్యకాలంలో వయస్సుతో నిమిత్తం లేకుండా గుండెపోటు సంభవిస్తుండటం ఆందోళన కలిగిస్తోందని, అందువల్ల ప్రతి ఇంట్లోనూ కుటుంబ సభ్యులకు కూడా సీపీఆర్ పై అవగాహన అవసరమని సూచించారు. ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఇతరులకు, కుటుంబ సభ్యులకు నేర్పించాలన్నారు. పోలీసు శాఖ తరుపున కమీషనరేట్‌లోని అన్ని పోలీసు స్టేషన్లకు (స్టేషన్ కి రెండు చొప్పున) డెమో బొమ్మలను కొనుగోలు చేసి సిబ్బంది రెగ్యులర్ ప్రాక్టీస్ కోసం అందజేస్తామని సీపీ ప్రకటించారు. శిక్షణలో భాగంగా వైద్యులు సీపీఆర్ సమయంలో చేయవలసిన, చేయకూడని పనులను గురించి డెమో ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, అడిషనల్ డీసీపీ వెంకటరమణ , భీం రావు , ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, డాక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# సహకార శాఖ ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరిస్తాము



**-టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి**

**చురకలు విలేఖరి,జగిత్యాల, అక్టోబర్, 16 :** జగిత్యాలలో సహకార శాఖ నాన్ గేజిటెడ్ ఆఫీసర్స్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికలు గురువారం నిర్వహించడం జరిగినది. ఎన్నికల అధికారిగా టిఎన్జిఓ జిల్లా కార్యదర్శి ఊకంటి అమరేందర్ రెడ్డి గారు వ్యవహరించడం జరిగినది. ఎన్నికల్లో ముఖ్యఅతిథిగా టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా సహకార అధికారి సిహెచ్. మనోజ్ కుమార్ గార్లు హాజరైనారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ,సహకార శాఖ ఉద్యోగుల సమస్యలన్నీ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేనిల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు టీఎన్జీవో సంఘం ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా సహకార అధికారి సిహెచ్. మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులందరం సమన్వయం తో పని చేసి జిల్లా లో సహకార శాఖను ముందు వరుసలో ఉంచేందుకు కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో సహకార శాఖ నూతన జిల్లా అధ్యక్షులుగా ఎండీ. నిజముద్దీన్,కార్యదర్శి గా చైతన్య, కోశాధికారిగా అభిషేక్,ఉపాధ్యక్షులు గా స్వప్న, అబ్దుల్ ఖలీం,వేణు మాధవ్, కార్యవర్గ సభ్యులు గా వెంకట సాయి రెడ్డి ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కోశాధికారి సాహెద్ బాబు, సూపరింటెండెంట్ ఎండి.అసద్, రాము, అబ్దుల్ సలాం, రాజేశ్వరి, సాయి కిరణ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ అమలయ్యే దాకా పోరాటం ఆగదు - బీసీ వర్గాల జేఏసీ

**-అక్టోబర్ 18న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపు**




**చురకలు ప్రతినిధి కోరుట్ల, అక్టోబర్ 16 :** బీసీ రిజర్వేషన్లు అమలులోకి రాకుండా పోరాటం ఆగదని,ఈ నెల 18న రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ వర్గాల జేఏసీ పిలుపునిచ్చింది. గురువారం కోరుట్ల పట్టణంలోని ప్రభాకర్ భవనంలో జరిగిన సమావేశంలో ఏఐటియుసీ కార్మిక సంఘాల జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు ఈ మేరకు మాట్లాడారు. 42శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సకుటుంబ సర్వే ఆధారంగా బీసీ వర్గాలకు అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించాలనే తీర్మానాన్ని అసెంబ్లీలో ఆమోదించి పార్లమెంటుకు పంపినట్లు గుర్తుచేశారు. అయితే హైకోర్టు ఉత్తర్వులు బీసీ వర్గాల్లో తీవ్ర నిరాశను కలిగించాయని ఆయన పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చే అధికారం కలిగి ఉన్నప్పటికీ, ఆసక్తి చూపకపోవడం దురదృష్టకర మన్నారు రాష్ట్రంలోని బిజెపి కేంద్ర మంత్రులు,ఎంపీలు తమ ప్రభుత్వాన్ని ఒప్పించలేకపోతే రాజీనామా చేయాలని సుతారి రాములు డిమాండ్ చేశారు. అలాగే,రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీ సంఘాల ప్రతినిధులతో కలిసి ప్రధానమంత్రి, రాష్ట్రపతిని కలుస్తామని ఇచ్చిన హామీ అమలుకాలేదని విమర్శించారు. జీవో 9పై హైకోర్టులో పిటిషన్ వేసిన రెడ్డిజాగృతి నాయకుడు బుట్ట మాధవరెడ్డి వంటి బీసీ ద్రోహుల కు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. బీసీలకు రాజ్యాధికారం లభించే వరకు తాము ఎలాంటి త్యాగానికైనా సిద్ధంగా ఉంటామని తెలిపారు. సిపిఐ బీసీ హక్కుల సాధన సమితి బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్ర బంద్‌లో భాగంగా రవాణా వ్యాపార,హోటళ్లు పాఠశాల లు బంద్ చేసి నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు గోపాల్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల బకాయిలు చెల్లింపునకు రాజీలేని పోరాటం



**టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**

**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 16 :**

పెన్షనర్ల బకాయిలు చెల్లింపులకు రాజీలేని పోరాటం చేస్తున్నామని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో టి.పి.సి.ఏ.జిల్లా స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా హరి అశోక్ కుమార్ పాల్గొని పలువురు రిటైర్డ్ ఉద్యోగులకు,అధికారులకు సభ్యత్వం ఇస్తూ వారిని సన్మానించారు. పెన్షనర్స్ వాయిస్ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024 మార్చి నుంచి ఇప్పటి వరకు ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగుల, ఉపాధ్యాయుల, అధికారుల పెన్షనరీ ప్రయోజనాల బకాయిలు అందక పెన్షనర్లు పలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరీశెట్టి విశ్వనాతం, ఉపాధ్యక్షులు వెల ముల ప్రకాష్ రావు, ఎం. డీ. యా కూబ్, సంయుక్త కార్యదర్శులు కట్ట గంగాధర్, విఠల్, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, ధర్మపురి అధ్యక్షులు కే. గంగాధర్, మల్యాల అధ్యక్షులు ఎం. డీ. యా కూబ్,మెట్ పల్లి అధ్యక్షులు మురళి, రాయికల్ అధ్యక్షులు వేణుగోపాల్ రావు, మధు సూదన్ రావు, వీరారెడ్డి, కరుణ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన విజెయ్ కుమార్

**-ఘన స్వాగతం పలికిన మండల పరిషత్ ఉద్యోగులు**
**-శుభాకాంక్షలు తెలిపిన నాయకులు**



**చురకలు విలేఖరి చిగురుమామిడి అక్టోబర్ 16 :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి ఎంపీడీవో గా తూపట్ల విజయ్ కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో మధుసూదన్ ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయగా ఆ స్థానంలో విజయ్ కుమార్ బాధ్యతలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిమ్మాపూర్ నుండి డిప్యూటేషన్ పై జమ్మికుంటలో విధులు నిర్వహిస్తూ చిగురుమామిడికి అధికారులు ఆదేశాల మేరకు వచ్చినట్టు చెప్పారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని మండల ప్రజలు సహకరించాలని ఎంపీడీఓ కోరారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. చిగురుమామిడి ఎంపీఓగా కిరణ్ కుమార్ బాధ్యతలు తీసుకున్నారు. కిరణ్ కుమార్ గతంలో చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల్లో కార్యదర్శిగా పనిచేసే పలు గ్రామాలు అభివృద్ధికి కృషి చేశారు. బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోను మండల పరిషత్ ఉద్యోగులు,కారోబార్ లు కలసి శుభాకాంక్షలు తెలిపారు. చిగురుమామిడి ఎంపీడీవోగా విజయ్ కుమార్,ఎంపిఓగా కిరణ్ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఇందుర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చింతపూల నరేందర్ పటేల్, మాజీసర్పంచ్ పుల్లూరి రాజు, హుస్నాబాద్ ఏఎంసి డైరెక్టర్ బొడిగె పరశురాములు గౌడ్,చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు అందే సురేష్ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.